
# మరణించని మానవుడు



హా హనుమంతరావు

అర్ధరాత్రి భయంకరంగా ప్రకృతి విజృంభించింది. ఆకాశంలో మేఘాలు రూపులు మార్చుకుంటున్నాయి. హోరుమని పెద్దగా గాలి వీస్తున్నది. దివాకర్ కిటికీ లోంచి బయటకు చూస్తున్నాడు. ఉన్నట్లుండి కుండపోతగా వర్షం ప్రారంభించింది. దివాకర్ తలుపులు అన్నీ మూశాడు. దగ్గరలో పిడుగు పడినట్లు పెద్దగా శబ్దమయింది. అప్రయత్నంగా వణికిపోయాడు దివాకర్. అంతలో సన్నగా పిలుపు వినబడింది....

"టెలిగ్రాం. సార్.. టెలిగ్రాం.."

తలుపు తెరిచి టెలిగ్రాం అందుకున్నాడు.

సంతకం పెట్టించుకొని వెళ్ళిపోయాడు మెసెంజర్.

వణికే చేతులతో కవరు విప్పి ఆదుర్దాతో చదివాడు.

"చెల్లెలు ప్రమాదస్థితిలో ఉంది. వెంటనే రావలెను— బావ"

ఒక్క మెరుపు మెరిసింది. పిడుగు వెంబడించింది.

"చెల్లీ.. సుధా.." అన్నాడు బిగ్గరగా దివాకర్.

వాన జల్లు ఒక్కసారిగా గదిలోపలికి ప్రవేశించింది. గాలికి లైటు కదులుతున్నది.

"సుధా.. సుధా.." అంటూ గొణుక్కున్నాడు. అతని నేత్రాలు వర్షిస్తున్నాయి.

"అన్నయ్యా.. ఒక్కసారి రావా ?.. ఎందుకన్నయ్యా నేనంటే అంత కోపం.. పోని నేను చనిపోతే నాకోసం ఒక కన్నీటి చుక్కనైనా రాలుస్తావా? నా శవాన్ని చూడడానికైనా వస్తావా ?" దీనాతిదీనంగా చెల్లెలి మొహం, దివాకర్ కళ్ళల్లో మెదిలింది.

నుదుటను పట్టిన చెమటను తుడుచుకున్నాడు. తలుపులు వేశాడు. వెళ్ళడానికి మనస్సంగీకరించడం లేదు. వెళ్ళకుండా ఉండలేడు. ఉదాసీనంగా నిట్టూర్చాడు.

అతని మస్తిష్కంలో ఏవో జ్ఞాపకాలు కదులుతున్నాయి. ఆ బలవంతమైన జ్ఞాపకాలకు దూరం కాలేక పోతున్నాడు. గత కొద్ది రోజుల క్రితం చెల్లెలు వ్రాసిన ఉత్తరం గుర్తుకు వచ్చింది.

అన్నయ్యా, నీకు హైదరాబాదు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. హైదరాబాదు వెళ్ళేటప్పుడు ఒకసారి ఇక్కడికి వస్తావుకదూ.... నువ్వీసారి తప్పక రావాలి అన్నయ్యా.. నీకో శుభ వార్త చెప్పాలి.. నువ్వు తప్పక రావాలి.. వదినకు నమస్కారములు చెప్పు. పిల్లలకు ఆశీర్వాదాలు. నమస్కారాలతో, నీ ఆశీర్వచనాలకై ఎదురు చూసే— నీ చెల్లెలు సుధ.

"శుభ వార్త.. శుభ వార్త.." అంటూ కసిగా ఆ రోజు ఆ ఉత్తరాన్ని చరిపి వేశాడు ఉన్మత్తుడిలా.

లైటు ఆరిపోయింది. దూరంగా కుక్క ఏడుస్తున్నది.. ప్రకృతి మరింత విజృంభించింది. అతనిలో అనేక ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి. శరీరమంతా చెమటలు పడుతున్నాయి.

"అమ్మా.." అంటూ నుదురు నొక్కుకున్నాడు.

"బాబ్బా... దానికి ఇంక తల్లీ, తండ్రీ నువ్వే బాబూ.."

ఆ నాడు తల్లి ఆ పసివాడు అరటూ అంటే సంతోషంగా అంగీకరించాడు.

"దాన్ని పెంచి పెద్దదాన్ని చేసి ఒక గౌరవనీయ కుటుంబ కోడలుగా చేయవలసిన బాధ్యత నీపై ఉంది బాబూ—" అంటూ ఆరు సంవత్సరాల సుధను అప్పగించి కన్ను మూసింది తల్లి.

ఆ నాడు తల్లికి వాగ్దానం చేశాడు. కాని ఈ నాడు వాగ్దాన భంగం చేశాడు. కారణం ? సుధ చెయ్యరాని పని చేసింది. అందుకే తనకు కోపం.. ఈ ప్రపంచంలో ఎవరిని ప్రేమించనంతగా ప్రేమించి సుధను పెంచి పెద్ద చేశాడు. విద్యా బుద్ధులు నేర్పాడు. ఇంటర్‌లో ఫస్టుక్లాసు వచ్చిందంటే మురిసిపోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల బి ఏలో చేరిపించాడు. చెల్లెలకు ఎటువంటి లోటు చెయ్యలేదు. సుధకు కూడా అన్నయ్య అంటే అపారమైన ప్రేమ. వదిన అంటే వల్లమాలిన అభిమానం.

దివాకర్ నయనాలు అశ్రుపూరితాలయినాయి. ఆ కన్నీటి వెనకాల ఏవో దృశ్యాలు కనబడుతున్నాయి.

* * *

"వదినా.. అన్నయ్య వచ్చిన తరువాత అన్నం తింటాను"

"మీ అన్నయ్య ఇప్పుడు వస్తారా ? రోజూ ఆయనతోటే తింటున్నాంగా.. ఇవాళ నాకు ఆకలేస్తోంది బాబూ—" అంది పార్వతి ప్రతిమాలే ధోరణిలో

"లేదు వదిన.. ఇవాళ అన్నయ్యతో చాలా విశేషాలు మాట్లాడాలి." అంది గోముగా సుధ.

"అప్పుడే తొమ్మిది అయింది. సినిమాకు వెళ్ళారేమో—"

"నువ్వు తిను వదిన—"

"నీ కాలేజి విషయాలు, మీ అన్నయ్య ఆఫీసు విశేషాలు వింటేగాని నాకు అన్నం సయించదు—

"ఆ—" అంది కళ్ళు పెద్దవి చేస్తూ సుధ...

* * *

తనకోసం సుధ ఉండేది. రోజూ ఎన్నో కబుర్లు చెప్పేది. తనంటే వల్లమాలిన ప్రేమ.. అభిమానం. కాని.. కాని. దివాకర్ మనస్సు మూగబోయింది. గాఢంగా నిట్టూర్చి తిరిగి ఆలోచించాడు. అతనిలో పశ్చాత్తాపము అంత కంతకు ప్రబలుతోంది. సుధ తప్పుపని చేసి ఉండవచ్చు. అవి పెద్ద శిక్షలకు అర్హాలు కావచ్చు కాని ఈ నాడు తుది ఘడియలలో ఉంది. తనని చూడాలనుకుంటున్నది నిర్దయగా తాను ఇంతవరకు తప్పించుకున్నాడు.. కాని నేడు. సుధకు తాను, భర్త తప్ప దగ్గిర వాళ్ళు ఎవరున్నారు.. తాను వెళ్ళకపోతే "

అతని శరీరంలో రక్త ప్రసరణ ఆగిపోయింది. ఒక్క క్షణం నిర్జీవమై పోయాడు. మొహంపై రంగులు మారాయి పిడికిడి బిగించాడు.. గాని చెల్లెలి మీది వాత్సల్యానికి దూరం కాలేకపోయాడు. కన్నీళ్ళు తుడుచుకున్నాడు వెళ్ళాలి తాను వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. గుప్పుమని లైటు వెలిగింది. కిటికీ తలుపులు తెరిచాడు. మేఘాలు గాలికి తేలిపోతున్నాయి. మిణుక్, మిణుక్ మంటూ నక్షత్రాలు మెరుస్తున్నాయి. ఇంటివాళ్ళు సినిమాకు వెళ్ళినట్లున్నారు అలా నిశ్శబ్దంగా ఉంది. బాల్కనీ గోడ గడియారం గంటలు కొడుతున్నది.

* * *

కారుచీకట్లను చీల్చుకుంటూ పోతున్నది రైలు. దివాకర్ మనస్సు "గతం" వైపు పరిగెడుతోంది. అతని కళ్ళముందర అనేక సంఘటనలు కదులుతున్నాయి.

* * *

"అమ్మా.. సుధా.. నీ అభిలాష, అభినందనీయమైనది కాదమ్మా—" అన్నాడు వ్యంగ్యంగా దివాకర్

"ఏమిటన్నయ్యా నువ్వు అనేది ?" అంటూ వేల చూపులు చూస్తూ ప్రశ్నించింది సుధ.

"నేను నిర్ణయించిన వరుడ్ని పెళ్ళి చేసుకో తల్లీ—" అన్నాడు ప్రతిమాలే ధోరణిలో సౌమ్యంగా దివాకర్

"అన్నయ్యా—" నోరు పెగలలేదు. ఆమె నయనాలు శ్రావణ మేఘాలయినాయి.

"పోనీ సుధా నీ కిష్టమైన వ్యక్తిని మనవాళ్ళల్లో నిర్ణయించుకో అమ్మా.." అంటూ సుధ బాధను నివారించింది పార్వతి.

"వదినా నువ్వు కూడా ఇలా అంటే నేనేమై పోవాలి—"

ఆమె కంఠం వణికింది. దివాకర్ కోపంగా అన్నాడు.

"ఆ వరుడికి ఏమి తక్కువ ?"

"అదే ప్రశ్న సుకుమార్ గారికి వేసుకోండి— అన్నయ్యా—"

కళ్ళు దించేసింది సుధ. రెండు క్షణాలు నిశ్శబ్దం..

"వాడి పేరు నా ముందర ఎత్తకు—" అన్నాడు ఈసడింపుగా దివాకర్.

"క్షమించు అన్నయ్యా.. ఆయనకేమి తక్కువో నాకు పాలుపోకుండా ఉంది.. పెద్ద చదువు. మంచి ఉద్యోగం.. గౌరవనీయమైన కుటుంబం.. పెద్ద ఆస్తి లేక పోయినా మనకు తీసిపోరు. పైగా—" అర్ధోక్తిలో ఆగిపోయింది సుధ

"ఇరువురు ఒకరిని ఒకరు ప్రేమించుకొని ఉండవచ్చు.. కాని అతనిది మనకులం కాదు తల్లీ ఈ వివాహం అంతా హర్షించ తగినది కాదమ్మా." అంటూ హితవచనాలు పలకసాగింది పార్వతి

"ఈ కులాలు, మతాలు, వర్గాలు, మనం ఏర్పరుచుకున్నవే కదా వదినా—"

సుధ మాటలకు అడ్డువస్తూ కఠినంగా అన్నాడు.

"నువ్వు అనవసరంగా మాట్లాడకు సుధా.. నిన్న కాక మొన్న కళ్ళు తెరిచావు. మాకు నీతులు చెపుతున్నావా ?"

పార్వతి భయపడింది. మెల్లగా సుధ కళ్ళలోకి చూస్తూ

"చూడమ్మా.. అత్తయ్యగారు చనిపోతూ నిన్ను మాకు అప్పగించారు అప్పటి నుండి ఎంతో ప్రేమతో పెంచాము. మీ అన్నయ్యకు, మనకు, కుటుంబానికి ఎటువంటి కళంకము రాకుండ చెయ్యవలసిన బాధ్యత నీపై కూడా ఉందమ్మా." అంటూ స్వాంత వచనాలు పలికింది.

"వదినా.. నన్ను క్షమించు.."

"నేను క్షమించినా, అమ్మా నిన్ను క్షమించదు సుధా.. క్షమించదు — పైగా నింతో క్షోభ పడుతుంది—"

"అన్నయ్యా.. నువ్వు నన్ను క్షమిస్తే, అమ్మ తప్పకుండా క్షమిస్తుంది"

"ఇంతకీ నీవు పట్టువదల వంటావా"

సుధకు మౌనమే శరణ్య మయింది.

"అయితే వెంటనే ఇక్కడ నుండి వెళ్ళిపో వాడిదగ్గరే ఉండు.. ఇకనుండి నీకు అన్నయ్య లేడు.— నాకు చెల్లెలు లేదు."

"ఏమండి. ఆవేశ పడకండి.. మనం కొంచెం ఆలోచించాలి"

"పార్వతి నువ్వు అనవసరంగా ఈ విషయంలో శోక్యం కలుగ జేసుకోకు.. దానికి అన్నయ్యలేడు. వాడు చనిపోయాడు.. అందుకే అది నిరంకుశురాలై పోయింది. నేను మరణించాను ఫిల్మ్ మరణించాను.... నే నొక మరణించిన మానవుణ్ణి.." ఇంకా ఏదో అంటున్నాడు దివాకర్ పిచ్చిగా. సుధ కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నది.

పార్వతి ఏమి మాట్లాడలేక పోతున్నది.

గోడ గడియారంలోని ముళ్ళు పరిగెడుతున్నాయి. క్యాలండరులో కాగితాలు చిరిగి పోతున్నాయి. ఇప్పుడు సుధ, సుకుమార్ శ్రీమతి. దివాకర్ బద్ధ వైరి.

చేతివేళ్ళు చురుక్కుమన్నాయి. ఉలిక్కిపడ్డాడు దివాకర్

సిగరెట్ క్రింద పడేశాడు. వేళ్ళు కాలుకున్నాడు.

అంతకన్నా దురుకైన మాటలే సుధమీద ప్రయోగించాడు తాను.

ఆమె, హృదయం చిన్నాభిన్నమైనట్లు బాధపడేది.

పెండ్లి చేసుకుని ఆశీర్వదించమని వస్తే ఆ నాడు నిందించి పంపేశాను. సుధ కన్నీరు గాని, పార్వతి ఏడుపుగాని తన గుండెను కరగించలేక పోయాయి..

కాని నేడు. అతని ఆలోచనలు ఆగి పోయినాయి. విజయవాడ స్టేషన్‌లో రైలు ఆగింది.

ఇప్పుడేందుకో దివాకర్ తేలికైనట్లు ఫీల్ అవుతున్నాడు ప్లాట్‌ఫారం చివర వరకు వచ్చి ఆకాశంలో నక్షత్రాలు చూస్తూ ఆలోచిస్తున్నాడు. మానవుడు మారుతున్నాడు. పరిస్థితులు పరిసరాలు మారుతున్నాయి. తాను యుగధర్మం గ్రహించలేదు. మారుతున్న ప్రపంచాన్ని అందుకో లేదు...

కాని ఇప్పుడు.. దివాకర్ మనస్సులో మార్పు వచ్చింది. గబగబా మొహం కడుక్కున్నాడు. గడియారంవంక చూశాడు.. గుంటూరు బండి బయలుదేరడానికి ఇంకా గంట టైమ్ ఉంది. టిఫిన్, కాఫీ సేవించాడు. గుంటూరు ప్లాట్‌ఫారం చేరుకున్నాడు. అనాలోచితంగా నడుస్తున్నాడు.

"అన్నయ్యా—" అంటూ ఆప్యాయంగా ఒక పిలుపు వినబడింది. వెనక్కి తిరిగాడు దివాకర్. తూర్పు దిక్కున బాలభానుని కిరణాలు విచ్చుకుంటున్నాయి. ఆకాశం రక్త వర్ణం దాల్చింది.

"అన్నయ్యా. ఇన్ని రోజులుగా లేకపోతే తేవద్దు."

[illegible]

[illegible] "[illegible]" [illegible] అదృష్టవంతుడు అని అనుకున్నాడు దివాకర్.. తరువాత 'ఆమె'కేసి చూశాడు.

గుండ్రని మొహం.. పెద్ద పెద్ద కళ్ళు తలలో తురిమిన సన్నజాజి పూలు. గులాబీరంగు శరీరం కాళ్ళకు పసుపు. పిల్లవాడ్ని హృదయానికి హత్తుకుంటున్నది. అది ప్రథమ కాన్పు కావచ్చు ఆ కళ్ళల్లో ఏదో వెలుగు, గర్వం, చెంపల్లో కెంపులు తొణికిస లాడుతున్నాయి.

దివాకర్ నేత్రాలు చెమర్చాయి. తాను ఎన్నో ఊహించాడు. ఎన్నో కలలు కన్నాడు.. అవన్నీ కల లుగా మిగిలి పోయాయి. తన చెల్లెలు పెళ్ళి దివ్యంగా చెయ్యాలనీ, "మామయ్యా" అని పిలిపించుకోవా లనీ, బావగార్ని ప్రతి పండుగకు పిలవాలనీ ఎన్నో అనుకున్నాడు. కాని అన్నింటికి దూరమైపోయాడు.

కారణం తన మూర్ఖత్వం.... భావన్తం.... సుధ, కాలేజిలో చదువుతున్నప్పుడు.. ఇంజనీరు సుకుమార్‌ని ప్రేమించింది. అది తనకు తెలుసు. సుకుమార్ మంచివాడని తెలుసు.. కాని లోకానికి భయపడ్డాడు ధైర్యం చేసి పెళ్ళి చేసుకుంది సుధ. తాను అభినందించలేదు.. అవమానించాడు . ఇప్పుడు అనుభవిస్తున్నాడు

అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ విజిల్ మోగింది. గబగబా రైలు ఎక్కాడు. అంతలో అతనికి, సుకుమార్ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

"బావగారూ.. పిల్ల కొట్టారని సంతోషిస్తున్నారు కానీ, ఇది కదలాలి, ఎన్నిచోట్ల ఎంతసేపు ఆగాలో ఆ భగవంతుడికి కూడా తెలియదు.. తరువాత గుంటూరు చేరాలి—"

# మరణించని మానవుడు

కంపార్ట్‌మెంట్ అంతా మనుష్యులతో, బుట్టలతో, ఉమ్మితో, చుట్టల పొగతో నిండిపోయింది.

దివాకర్ స్మృతి పథంలో ఇంకో సంఘటన మెదలుతున్నది.. అప్పుడు తాను గుంటూరు నుండి విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. ఆ రోజు రైలు ఎక్కించడానికి వచ్చాడు.. అప్పుడు ఇలాగే బండి నిండా జనం. బుట్టలు.. అప్పుడు అన్నాడు "అయ్యా.. ఆరో పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయితే గాని, మీరందరూ పడుకోడానికి, మీ వెంట తెచ్చుకున్న బుట్టలు, మూటలు సీట్లపై పరుచుకోడానికి వీలుండ"దంటూ వ్యంగ్యంగా చివాట్లు పెట్టాడు. తనకు సీటు సంపాదించాడు. అసలు సుకుమార్ సున్నిత హృదయుడు. తానే ఎంతో నిర్దయతో ప్రవర్తించాడు. సంస్కార రహితంగా అతని హృదయాన్ని గాయపరచాడు. రైలు కదిలింది.. దివాకర్ ఆలోచనలు వెనక్కు వెళ్ళాయి.

గుంటూరులో ఉన్నప్పుడు చెల్లెలు అప్పుడప్పుడు తనింటికి వచ్చేది. మామునంగా పూరుకునే వాడు. తాను తిరిగి వెళ్ళేవాడు కాదు.. పార్వతిని వెళ్ళనిచ్చేవాడు కాదు . వాళ్ళకు దూరంగా ఉండాలని విజయవాడ మారాడు..

రైలు తన అలవాటు ప్రకారం కృష్ణ ఇవతల గట్టు దగ్గర ఆగింది. అది దుర్గంధ భరిత ప్రదేశం. దివాకర్ క్రిందకు దిగి, కృష్ణానది కేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు.. విజయవాడ వచ్చిన తరువాత కూడా సుధ అప్పుడప్పుడు రావడం ప్రారంభించింది. అప్పుడు వైజాగు వెళ్ళాడు..

[illegible] హైదరాబాదు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు.. అప్పుడు ఎందుకో చెల్లెలికి దూరం కావాలని ప్రయత్నించాడు.. కాని ఇప్పుడు.. తాను మారాలి.. తప్పదు తాను మారాలి.. సుధకు దూరం కాకూడదు.. తనకు సుధ, సుధకు తను తప్ప దగ్గిర వాళ్ళు రక్తసంబంధం ఉన్నవాళ్ళు ఎవరు ఉన్నారు. సుధకు దూరం కాకూడదు.

రిక్షా ఆగింది.

* * *

గబగబా కాంపౌండువాల్ దాటి లోపలికి ప్రవేశించాడు. వీధి తలుపు తాళంవేసి ఉంది. ప్రక్క భాగం వాళ్ళని అడిగాడు.

"ఏమండి సుకుమార్‌గారు ఎక్కడికి వెళ్ళారు"

"ఇప్పుడే ఆసుపత్రికి వెళ్ళారు—"

"ఏ. ఆసుపత్రి ?"

"మిత్రప్రియ హాస్పటల్ — కొత్తపేట—"

ఇంటాయన ఇంకా ఏదో అడుగుతున్నాడు.

"థాంక్స్" అంటూ గబగబా రిక్షా ఎక్కాడు దివాకర్. రిక్షా పోతున్నది. "త్వరగా పోనియ్యమని" తొందర పెడుతున్నాడు.

ఓవర్ బిడ్జి మీద కష్టంగా తొక్కుతున్నాడు రిక్షావాలా

దివాకర్ మనస్సులో దేవుడ్ని ప్రార్థిస్తున్నాడు. చెల్లెల్ని రక్షించమని, తాను ఒక బాంధవ్యుడననీ భగవంతుడ్ని వేడుకుంటున్నాడు. చర్చిలో గంటలు మోగుతున్నాయి "హే భగవాన్ నన్ను క్షమించు.., క్షమించు" అంటూ మనస్సులో విలపిస్తున్నాడు.

"దిగండి బాబూ" రిక్షావాడి పిలుపుతో ఉలిక్కిపడి దిగాడు.

గేటు దగ్గరకురాగానే ఎడమ కన్ను అదిరినట్లయింది. గుండె బలహీనంగా కొట్టుకుంటున్నది. నెమ్మదిగా లోపలికి నడిచాడు.

ఒక కారు చుట్టూరా జనం గుమ్మి గూడి ఉన్నారు. సన్నగా ఎవరో ఏడుస్తున్నారు. ఎవరివో మాటలు వినబడుతున్నాయి.

"పాపం వాళ్ళన్నయ్య వస్తారని ఉంచారు—"

"హైదరాబాదు నుండి రావాలంటే మామూల్యమా ?"

"రాదలచుకుంటే రాత్రికే రావచ్చు.. అసలు అతగాడికి రావడం ఇష్టం లేదు. ఎంత నిర్దయుడు"

"ఎన్నో ఉత్తరాలు రాశారుట—"


"అలాంటి వాళ్ళు బ్రతికున్న ఒకటే చచ్చినా ఒకటే—"

"చెల్లెలికి ఇంత బలవంతపు చావు తెప్పించి ఆ అన్నయ్య మాత్రం ఏమి సుఖపడతాడు—"

దివాకర్‌కు ఆ మాటలు శరాల్లా తగులుతున్నాయి.

గబగబా గుంపులో చొరబడి కారు కిటికీ లోంచి లోపలికి చూశాడు. ఒక్కసారి జేబు రుమాలుతో మొహం తుడుచుకొని, గబగబా వరండాలోకి వెళ్ళాడు.

"నేను అదృష్టవంతుణ్ణి.. నా చెల్లెలు చని పోలేదు" అని అనుకున్నాడు. ఉన్న నాలుగు వరండాలు మూడుసార్లు తిరిగాడు. ఎవరు కనబడలేదు. మళ్ళీ ఇంకోసారి రెండో వరండాలోంచి వెళ్తూ



ఉండి "బావగారూ" అంటూ సన్నగా పిలుపు వినబడింది. వెనక్కి తిరిగాడు దివాకర్.

స్తంభం ప్రక్కన నిల్చున్నాడు సుకుమార్. జుట్టు చెదిరిపోయింది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. చాలా దైన్యంగా ఉన్నాడు.

"గుర్తు పట్టలేక పోయాను క్షమించండి" అంటూ చేతులు కలిపాడు దివాకర్. ఉష్క హాసం చేసి అన్నాడు సుకుమార్

"మీకు శ్రమ కలిగించినట్లున్నాను—"

ఒక్కసారి సుకుమార్ కళ్ళల్లోకి చూసి కళ్ళు దించేశాడు దివాకర్

"మీరు వస్తారని వూహించలేదు—"

"నన్ను క్షమించండి బావగారూ.. సుధ.. సుధ ఎక్కడుంది—"

అతని నయనాలు అశ్రుపూరితాలయినాయి.

"ఒక అరగంట క్రితం నెప్పులు ప్రారంభమయినాయి. కాన్పు చాలా కష్టమవుతుందని డాక్టర్ చెప్పింది—"

"మీరేం దిగులు పడకండి.. భగవంతుడు కాపాడుతాడు—"

సుకుమార్ మౌనంగా వూరుకున్నాడు.

"నన్ను క్షమించండి బావగారు. మిమ్మల్ని అనవసరంగా బాధ పెట్టాను.. నన్ను క్షమించండి" అంటూ చేతులు పట్టుకున్నాడు దివాకర్ "ఇప్పుడవన్నీ ఎందుకులెండి—" అంటూ మృదువుగా చేతులు విడిపించుకున్నాడు సుకుమార్.

రెండు నిమిషాలు నిశబ్దం రాజ్యమేలింది.

"గుడ్ న్యూస్. మొగపిల్లాడు. మిస్టర్ సుకుమార్. తల్లి పిల్లాడు కులాసా కాని—" అంటూ ఆగింది డాక్టర్.

"ఏమి డాక్టర్—" అంటూ ఆదుర్దాగా అడిగాడు సుకుమార్.

"ఆమె.. పాపం.. అమ్మా.. అమ్మా.. అన్నయా అన్నయ్యా.. అంటూ కలవరించింది.. వాళ్ళన్నయ్యను పిలిస్తే మంచిది"

"నేనే వాళ్ళ అన్నయ్యను.. ఇప్పుడు చూడవచ్చా" అన్నాడు గంభీరంగా దివాకర్ అతని మొహంలో జీవంలేదు..

"ఓ. కే. ఇక ఫరవాలేదు.. కొంచెంసేపు ఆగారి.." అంటూ వెళ్ళిపోయింది డాక్టర్ మిత్ర ప్రియం.

"బావా. నా సుధను నాకు దక్కించావు—" అంటూ దివాకర్ చేతిని నొక్కాడు సుకుమార్

"నేనింతవరకు నా చెల్లెల్ని అనవసరంగా దూరం చేసుకున్నాను.. కాని నేడు—" దివాకర్ కంఠం గద్గదికమయింది.

"బావగారు పెళ్ళి అయిన దగ్గర నుండి మీచెల్లెలు యమయాతన అనుభవించింది. అటు మీరు దూరమైపోతే, నన్ను విడిచి వెళ్ళలేక ఎంతో విలపించింది.. పెండ్లి అయిన తరువాత మీ మనస్సు మార్చుకుంటారని ఎంతో ఆశించింది.. కాని—"

దివాకర్ పిచ్చిగా చూస్తున్నాడు.

"మీరామె ఆశలు అన్నీ వమ్ము చేశారు.... ఎన్నో ఉత్తరాలు రాసింది. ఎన్నో కలలు కంది ... ఈ శుభవార్త మీకు తెలుపుదామని ప్రయత్నించింది.. కాని వీలుపడలేదు. మీరు హఠాత్తుగా విశాఖపట్టణం నుండి హైదరాబాదుకు ట్రాన్స్‌ఫర్ పోయారు—"

అంతలో నర్సు టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ వచ్చి "సుధాదేవిగార్ని చూడవచ్చు" అంది.

* * *

తప్పు చేసిన వాడిలా స్టూల్ మీద కూర్చున్నాడు దివాకర్.

"అమ్మా.. సుధా. అమ్మా." అంటూ సుధ చేతులు స్పృశించాడు దివాకర్. బలహీనంగా కళ్ళు విప్పింది సుధ.

"అన్నయ్యా.. వచ్చావా ?" ఆమె నేత్రాలు ఆనందాశ్రువులతో నిండాయి

"వచ్చానమ్మా. వచ్చాను—" అన్నాడు కన్నీరు తుడుచుకుంటూ..

"నన్ను క్షమించు అన్నయ్యా—" అందామె బలహీనంగా.

"నిన్ను నేను క్షమించినా నన్ను క్షమించడు భగవంతుడు.."

"అన్నయ్యా నువ్వలా అనకన్నయ్యా "

ఒక బస్సులో వెనుక సీటులోని 28ఏళ్ళ యువకుడు ముందు సీటులోని 25 సంవత్సరముల తల వెంట్రుకలు నెరసిన యువకుణ్ణి చూసి ముసలివాడనే భావనతో:

"ఇది ఏవూరండి తాత గారూ !"

"ఇది మైదుకూరన్నయ్యా!"

ఆశీర్వాదం (కడప)

"మీరెక్కువ శ్రమ తీసుకోకూడదమ్మా.. విశ్రాంతి తీసుకోవాలి—" అంది నర్సు.

"సుధా, సంతోషంగా ఉండమ్మా. ఇక కలతలన్నీ తీరిపోతాయి.... మనకు మంచి రోజులు వస్తాయి—"

"సుధా. మీ అన్నయ్య చాలా మారిపోయారు" అన్నాడు సుకుమార్ అతని నేత్రాలు మెరుస్తున్నాయి.

"ఏమండి బాబు ఎలా ఉన్నాడు ?"

"అంతా వాళ్ళ మావయ్య పోలిక—" అన్నాడు సుకుమార్ నవ్వుతూ

"నేను అదే అనుకున్నాను. కాని అన్నయ్య బాధ పడతాడని—"

"అదేమిటమ్మా అలా అంటావు. మేనమామ పోలికలు రాకుండా ఎక్కడికి పోతాయి ?" నా పోలికలు వచ్చినా, నా గుణాలు రాకపోతే అదృష్టవంతుడే—" అతని కంఠంలో విషాదపు ఛాయ ప్రతిధ్వనించింది.

"అదేమిటన్నయ్యా అలా అంటావు నువ్వు వస్తావని కలలో కూడా అనుకోలేదు. కాని నా బాబు అదృష్టవంతుడు"

"మేము మీకు టెలిగ్రాం ఇద్దామనుకున్నాము. కాని మీ హైదరాబాదు ఎడ్రెస్ తెలియదు. అందుకే వూరుకున్నాము కాని భగవంతుడు మిమ్మల్ని రప్పించాడు—" అన్నాడు కృతజ్ఞతా పూర్వక స్వరంతో సుకుమార్

"అయితే మీరు నాకు టెలిగ్రాం ఇవ్వలేదూ" అంటూ లేచి నిల్చున్నాడు దివాకర్. రెండుక్షణాలు నిశ్శబ్దం తాండవించింది.

"అప్పుడే వెళ్ళిపోతున్నావా అన్నయ్యా—" అంది సుధ బాధగా.

"అయితే ఈ టెలిగ్రాం ఎవరు ఇచ్చారు—" అంటూ జేబులోంచి టెలిగ్రాం తీశాడు దివాకర్ అతని మొహంపై రంగులు మారాయి టెలిగ్రాం పరిశీలించినపిదప, సుకుమార్ ఏదో స్ఫురించినట్లు "మీ ఎడ్రస్ ఏమిటి బావ—" అని అడిగాడు. చెప్పాడు దివాకర్

"క్షమించండి.. అయితే మా బావకని ఇచ్చిన టెలిగ్రాం మీకు అందిందన్నమాట.. ." అంటూ ఒక ఆగంతకుడు ప్రవేశించాడు ఆశ్చర్యంగా శ్రోతలందరూ విస్తుపోయారు

"క్షమించండి మీ సంభాషణ గత కొద్ది నిమిషాల నుండి వింటున్నాను [illegible]—" మధుసూధనం ఆగాడు.

"అవునురా మధూ నువ్వు చెప్పిన ఎడ్రెస్ ఇచ్చాను." అన్నాడు సుకుమార్ సుధ ప్రశ్నకు దారిగా మిగిలిపోయింది.

"ఇక నన్ను చెప్పనియ్యండి ఆ ఇంట్లో నిన్ననే నేను ప్రవేశించాను. మీ బావగారి పేరు, నా పేరు ఒకటే అవడం, ఒకే ఇంట్లో ఉండడం వల్ల ఈ పొరపాటు సంభవించింది."

"అయితే చాలా అన్యాయం జరిగిందే" గత కొద్ది గంటల క్రితం జరిగిన సంఘటన దివాకర్ స్మృతిపథంలో మెదిలింది..

"అన్యాయం ఏమి జరగలేదు మొన్ననే మా బావ ఆ ఇల్లు ఖాళీ చేసి మద్రాసు వెళ్ళాడు"

అర్థం కానట్లు అందరూ మధుకేసి చూశారు.

"మా బావ నా మీద దావా వేశాడు కుమార్. దావా వేశాడు.. ఇప్పుడే నోటీసు అందింది—"

"ఎందుకు వేశాడండి—" అన్నాడు ఆలోచింతగా దివాకర్

"మామయ్య పోతూపోతూ దుర్వ్యసనాలకు నిలయమైన కొడుకుకు సగం, కూతురికి సగం ఆస్తి రాసి పోయాడు"

శూన్యంలోకి చూస్తూ తిరిగి చెప్పసాగాడు మధుసూధనం.

"ఈ పెద్ద ఆస్తి అనేక తగవులాటలకు దారి తీసింది. తన ఆస్తి మొత్తం తగలేశాడు భార్యను వదిలివేశాడు చెల్లెల్ని ఆస్తి కోసం వేధించసాగాడు. కాని నేను ఒప్పుకోలేదు. ఆస్తిని దుర్వినియోగం పరచడం ఇష్టంలేదు. అసలే ఒడి రోగిష్టిది. పైగా ఈ పరిస్థితులు బాగా ఆమెపై పనిచేశాయి. ఆమెకు అన్నయ్యంటే వల్లమాలిన అనురాగం, ప్రేమ. అందుకే చివరి ఘడియల్లో కూడా అన్నయ్యను తలుచుకొంది"

ఇప్పుడు మధుసూధనం కళ్ళల్లో నీరులేదు.

"చూడండి.. కొంతమంది మనుష్యుల్లా పుట్టి జంతువుల్లా జీవిస్తారు.. వాళ్ళను జంతువులతో పోల్చకూడదు.. వాళ్ళు మరణించిన వాళ్ళుగా భావించాలి. వాళ్ళకు అభిమానాలు ప్రేమలు ఉండవు.. వాళ్ళ మాట, దోవతప్ప ఇంకోళ్ళ మాటకు విలువ ఇవ్వరు—"

అతని కంఠం గాద్గదిక మయింది.

## మరణించని మానవుడు

"కొంత మంది ఎవరు లేక పోయినా బ్రతుకుతారు. కొంత మంది తమవారిలో ఏ ఒక్కరు లేక పోయినా బ్రతకలేరు."

మధుసూధనం లేచాడు. సుకుమార్ అతనిని వెంబడించాడు. ఇద్దరు ఏదో మాట్లాడుకుంటూ న్నారు...

దివాకర్, సుధ చెయ్యి గట్టిగా పట్టుకుంటూ..

"నేను మరణించలేదమ్మా.. ఈ మానవుడు మరణించలేదు.. నేను మరణించని మానవుడ నమ్మా.." అంటున్నాడు విషాదంగా. సుధ సంతోషంగా కళ్ళు మూసుకుంది. ★